కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సరళారెడ్డి.

పారిశ్రామిక రంగంలో నారీ విజయం

ఉత్పత్తి, ఉద్యోగాలు, ఉపాధికి పెద్ద పీఠ
కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత
ఆర్‌బీవోఎల్ అధినేత్రి సరళారెడ్డికి అవార్డు అందజేసిన కలెక్టర్

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారు. ఇంతకాలం పారిశ్రామిక రంగం వైపు ఆసక్తి కనబరచని మహిళలు ఇపుడు చరిత్ర తిరగరాస్తున్నారు. తమ పరిశ్రమ ఉత్తత్తుల పెంపు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కార్మిక సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారు ఆ మహిళా పారిశ్రామికవేత్త.. వికారాబాద్ జిల్లా తొలి మహిళా పారిశ్రామిక వేత్తగా అవార్డు దక్కించుకున్న ర్యాడికల్ బయో ఆర్గానిక్ లిమిటెడ్ (ఆర్బీవోఎల్) మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళా శ్రీనివాస్‌రెడ్డికి మేడే సందర్భంగా శుక్రవారం కలెక్టర్ దీపక్ తివారీ ఘనంగా సత్కరించారు. కార్మికుల సంక్షేమానికి పాటుపడుతూ సంస్థకు గుర్తింపు తీసుకువచ్చారు. వారి సంక్షేమం, సవతులు, అభివృద్ధికి పెద్ద పీఠవేశారని కలెక్టర్ అభినందించారు.

అంచెలంచెలుగా..

తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం జక్కేపల్లి వద్ద 15 ఏండ్ల క్రితం నెలకొల్పిన ఆర్బీవోఎల్ సంస్థలో నిత్యం 60 వేల లీటర్ల ఈఎన్ఏ ఉత్పత్తులు చేపట్టేవారు. 2019లో పరిశ్రమకు ఎండీగా బుయ్యని సరళారెడ్డి నియమితులైనారు. అప్పటి నుంచి ఉత్పత్తుల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించారు. మెరుగైన ఉత్పత్తులు సాధించాలంటే నైపుణ్యం గల ఉద్యోగ, కార్మికుల నియామకానికి ప్రాధాన్యత ఇచ్చారు. స్థానికులైన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. దాంతో గణనీయమైన ఉత్పత్తులకు మార్గం సుగమం చేశారు. 2022లో పరిశ్రమలో ఇథనాల్ ప్లాంటు ఏర్పాటుకు కృషి చేశారు. ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణకు ఇథనాల్ ఉత్పత్తులను చేపట్టాలని సంకల్పించారు. పెట్రోలులో 20 శాతం కలిపే ఇథనాల్‌ను తయారీ చేసేందుకు దేశవ్యాప్తంగా కొన్ని పరిశ్రమలు మాత్రమే స్థాపించారు. అందులో ఆర్‌బీవోఎల్ ఒకటిగా చెప్పవచ్చు. 2023లో తమ పరిశ్రమలో ఇథనాల్ ఉత్పత్తులను ప్రారంభించేందుకు సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సహకారం తీసుకున్నారు. అంచెలంచెలుగా ఉత్పత్తులు మెరుగు పరుచుకొంటూ ప్రస్తుతం రోజుకు 90 వేల లీటర్ల నుంచి 2 లక్షల లీటర్ల వరకు తయారీ చేస్తున్నారు. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు ఇథనాల్ రవాణా చేస్తున్నారు. ముమ్మందు విమానాల ఇంధనానికి కూడా తమ సంస్థ కృషి చేస్తుందని సరళారెడ్డి తెలిపారు. కార్మికుల ప్రోత్బలం వల్లనే ఈ విజయం సాధ్యమైందని ఆమె అన్నారు. ముమ్మందు కూడా వారి సంక్షేమానికే పెద్ద పీఠ వేస్తామని స్పష్టం చేశారు. ఈ అవార్డు తమ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

సిడి తండా పారిశ్రామిక వాడలో తటకాన్ని తలపిస్తున్న మురుగు నీరు

సమస్యల సుడిగుండంలో రెడ్డి కాలనీ ప్రజలు

కలెక్టర్ గారు స్పందించండి జన వాసాల మధ్య మురుగునీటి తటాకం
ఉదయం ఉక్క పోత.. రాత్రి దోమల మోత

నందిగామ, మే 1, ప్రభాతవార్త: అధికారుల అలసత్వం.. ప్రజా ప్రతినిధుల నిరక్ష్య్ల వెరసి నందిగామ మండలం సిడితండా గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డి కాలనీ ప్రజలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లోని కాలనీలో నుండి వెలువడుతున్న మురుగునీరు రెడ్డి కాలనీలో జనవాసాల మధ్య నిలిచిపోయి చెరువును తలపిస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుర్గంధపూరితమైన వాసనతో పారిశుద్ధం లోపించి చెరువును తలపిస్తున్న పట్టించుకునే దిక్కే కరువైందని, పగలంతా ఉక్కపోతతో.. రాత్రంతా దోమలమోతతో నర్నక అనుభవిస్తూ నిద్రలేమి రాత్రులు గడుపుతున్నామని కాలనీ ప్రజలు వాపోతున్నారు. నందిగామ, సిడితండా గ్రామపంచాయతీల మధ్య సమన్వయం కుదరక రాజకీయాల కక్ష సాధింపు చర్యలతో మురుగునీరు చెరువును తలపిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ప్రజా ప్రతినిధుల, అధికారుల నిరక్ష్య్ల తీరుపై కాలనీ ప్రజలు నిప్పులు గక్కుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సత్వరమే స్పందించి సిమెంట్ పైప్ లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని రెడ్డి కాలనీవాసులు కలెక్టర్ ను మొరపెట్టుకున్నారు.

హకీంపేట్ ఆర్టీసి డిపో వద్ద మేడే సంబరాలను జరుపుకున్న ఉద్యోగులు, అదే విధంగా ఆర్టీసి ఉద్యోగుల సమ్మె విజయవంతం కావటంతో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జిల్లా ఆర్టీపి మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, ఆర్టీసి జెఎసి నాయకులు, పలువురు నాయకుల దృశ్యం

ఆర్టీసి సమ్మె విజయవంతంతో
సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త:
హకీంపేట్ ఆర్టీసి డిపోలో కార్మికులు,పలువురు నాయకులు మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. శుక్రవారం మేడే సందర్భంగా శామీర్‌పేట మండలంలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో ఉద్యోగులు వేడుకలను జరుపుకున్నారు. మేడే సందర్భంగా జెండాను ఆర్టీసి జెఎసి నాయకులు ఆవిష్కరించారు. అదే విధంగా ఇటీవల జరిగిన ఆర్టీసి సమ్మె విజయవంతం కావటం, ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంగీకారం తెలుపటంతో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డితో పాటు ఆర్టీసి డిపో మేనేజర్ సరిత, ఆర్టీసి జెఎసి నాయకులు గోపు శ్రీనివాస్, మరి కొందరు నాయకులు డిపో మేనేజర్, పలువురు ఉద్యోగులు పాల్గొని పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి కార్మికులను ఆదుకోవటానికి ముందుకు వచ్చినందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

10న తెలంగాణ పర్యటనకు రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మేడ్చల్, మే 1. ప్రభాతవార్త : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10వ తేదీన తెలంగాణ పర్యటనకు రానున్నారని, మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి చేపట్టనున్న తెలంగాణ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేయనున్న సభకు ప్రజలు హాజరు కావాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం గుండ్లపోచంపల్లిలో డివిజన్ అధ్యక్షుడు కావేరీ శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటనలో భాగంగా సుమారు రూ.7 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని రైల్వే, జాతీయ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రధాని పాల్గొనబోయే సభను జన ఆగ్రహ సభగా పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు విక్రమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ప్రజా ఆగ్రహ సభ మేడ్చల్ జిల్లా ఇంచార్జి అంజన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున ముదిరాజ్, సముద్రాల హంసారాణి, డివిజన్ ఇంచార్జీ జగన్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, గడిల విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, రామారావు, నాయకులు రవీందర్ గౌడ్, కిషన్, జంగా రెడ్డి, చెంచాల సురేష్, అర్జున్ బాబు, నవనీత, వెంకట్ గౌడ్, రాజు ముదిరాజ్, విక్రమ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

స్పందించారు... శుభ్రం చేశారు

వార్తకు స్పందన

నందిగామ, మే 1, ప్రభాతవార్త: నందిగామ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కాలనీలో ఉన్న తాగునీటి బోరు మోటర్ వద్ద లోపించిన పారిశుద్ధం మురుగు ప్రదేశాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రం చేశారు. తాగునీటి నల్లా .. ఉండొచ్చా ఇలా..? అనే శీర్షికతో ప్రభాత వార్తలో వచ్చిన వార్త కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.


తాగునీటి బోరు మోటర్ వద్ద శుభ్రం చేస్తున్నా పారిశుధ్య సిబ్బంది.

ప్రభాతం తగ్గిన ఉల్లి

నష్టాలబాటలో ఉల్లి సాగు రైతులు
పెట్టుబడి సైతం రావడం లేదు
పెట్టుబడి కొండంత రాబడి గోరంత

మర్పల్లి ,మే 1, ప్రభాతవార్త : ఎన్నో ఆశలతో ఉల్లిగడ్డ సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో పెట్టుబడి సైతం చేతికి రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సారి ధరలు ఆకాశాన్ని అంటి ఉల్లి వినియోగదారులను ఏడిపిస్తుంది . మరోసారి ధరలు పాతాళానికి పడిపోయి రైతులను కంటతడి పెట్టిస్తుంది .కొన్నిసార్లు ఉల్లి ఘాటుకు వినియోగదారులు విలవిలలాడితే ప్రభుత్వంసైతం దిగివచ్చి ఉల్లి గడ్డకు సబ్సిడీ ఇచ్చి వినియోగదారులను ఆదుకునే స్థితికి పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి.అన్నివేసి చూడు నన్ను వేసి చూడు అన్నట్టు ప్రతి తాలింపులో ఉల్లి లేనిదే వంటలేదు.ఎన్నో ఔషధ గుణాలున్న ఉల్లిగడ్డ. తల్లిచేయని మేలు ఉల్లి చేస్తుందంటారు.అలాంటి ఉల్లిని పండించిన రైతుకు ధరలు లేకపోవడంతో పెట్టుబడి రాక అప్పులే మిగులుతున్నాయి.

ప్రస్తుతం మార్కెట్లో ఉల్లిగడ్డ ధరలు గణనీయంగా తగ్గిపోయాయని 10,11,రూపాయలకు కిలో ధర పలుకుతుంది మర్పల్లి మండలంలో పంచలింగాల్,పట్లూర్, కల్‌కోడా, కొంశట్టుపల్లి,ఘనాపూర్,మొగిలిగుండ్ల,తుమ్మలపల్లి,బిల్‌కల్స్ ఆమాల్లో రైతులు అధికంగా ఉల్లిగడ్డ సాగు చేస్తున్నారు.ఉల్లి దిగుబడి వచ్చిన ధరలు లేవు అసలే ధరలు లేకపోవడం,మార్కెట్‌కుఉల్లిగడ్డను తరలిస్తే రవాణా చార్జీలు అమాలి,ట్రేడర్,కమిషన్లు పోను చేతికి కూలి డబ్బులు సైతం రావడం లేదని రైతులు అంటున్నారు.

కొందరు రైతులు ఉల్లి గడ్డను మార్కెట్ వేయకుండా బస్తాలు ట్రాక్టర్ల నింపుకొని గ్రామాల్లోతిరిగి బస్తా 300,400, వందల రూపాయలకు అమ్ముకుంటున్నారు.ఎకరం పొలంలో ఉల్లి సాగు చేయాలంటే 5000వేల రూపాయలు ఖర్చు వస్తుందని ఎకరానికి 5కిలోల విత్తనాలు పడుతాయని విత్తనాలు పోసిన తరువాత 45 రోజులకు నారు నాటటానికి వస్తుందని,నవంబర్ మాసంలో ఉల్లి నాట్లు వేస్తామని రైతులు తెలిపారు.

నాట్లు వేసిన 3నెలల 15రోజులకు పంట చేతికి వస్తుందన్నారు.క్వింటాలుకు 2000 వేల వరకు ధరలు పలుకుతే రైతుకు ఏంగిట్టుబాటు అవుతుందని రైతులు అంటున్నారు. హార్టికల్చర్ అధికారులు ఉల్లిసాగుకు సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

కార్మికుల కృషి దేశ ఆర్థికాభివృద్ధికి పునాది

..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్..కలెక్టరేట్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మేడే) వేడుకలు ..ఉత్తమ ఉద్యోగులకు సన్మానాలు ..పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 1, ప్రభాతవార్త:
కార్మికుల కృషి దేశ ఆర్థికాభివృద్ధికి పునాది అని, కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని వాతావరణం కల్పించటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ (ఐఏఎస్-లోకల్‌బాడీస్)) అన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్స వ (మేడే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్లు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. సమాజ నిర్మాణంలో కార్మికుల అపారమైన సేవలను, వారి కృషికి గౌరవం దక్కుతుందని పలువురు స్మరించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ కార్మిక వర్గానికిచ కార్మిక,ఉద్యోగ రంగానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమం కోసం జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి (రెవెన్యూ) మాట్లాడుతూ కార్మిక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయటం, కార్మికుల జీవిత స్థితిగతులను మెరుగుపర్చటం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ మేడే సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని వారు సన్మానించి సత్కరించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అంజనేయులు, ఈఎస్ఐ విభాగానికి చెందిన కనకదుర్గాదేవి, ఐటిఐ

మేడే సందర్భంగా విద్యను అభ్యసిస్తున్న కుమారి మీనాను బెస్ట్ చైల్డ్ సర్వర్‌గా గుర్తించి సత్కరించిన జిల్లా అదనపు కలెక్టర్లు.పాల్గొన్న అధికారుల దృశ్యం

మేడ్చల్ ప్రిన్సిపల్ హనుమానాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మనోహరరెడ్డిని ప్రశంసిస్తూ సత్కరించారు. బాలకార్మికత్వం నుంచి రక్షించబడిన, ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న కుమారి మీనా ను బెస్ట్ చైల్డ్ సర్వేవర్‌గా గుర్తించి అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్‌రెడ్డిలు సత్కరించారు. ఆమె పట్టుదల, విద్యపై పెంచుకున్న ఆసక్తిని అధికారులు అభినందించారు. అడ్మినిస్ట్రేటీవ్ కార్యాలయం నుంచి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ లక్ష్మిపతి కార్మిక సంక్షేమ

ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన అదనపు కలెక్టర్లు.పాల్గొన్న ఉద్యోగుల దృశ్యం

పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు సాయి సుమన్, ఆంజనేయులు కార్మికులకు కొత్త చట్టాలు (లేబర్ కోడ్స్)ను, ఉద్యోగుల హక్కుల గురించి వివరించారు.కార్మికులు తమ హక్కులను కల్గి ఉండటం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు. జిల్లాలో కార్మికులకు అవగాహన కల్పించేందుకు మే 2నుంచి 10వ తేదీ వరకు ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో కార్మిక చట్టాలు, భద్రతా ప్రమాణాలు, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విషాదం నింపిన ఓఆర్ఆర్ ప్రమాదం

అక్కడికక్కడే ఆరుగురు మృతి

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, మే 1, (ప్రభాతవార్త): వైవదర్శనానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తు ఓ ఆర్ ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుబం దృశ్యాలు చూపరులను కంటతడిపెటస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలోని ఎగ్జిట్ 16 దగ్గర జరిగింది. సిరిసిల్ల ప్రాంతానికి చెందిన రెండు కుటుంభాలకు చెందిన ఏడుగురుకారులో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మినర్శింహ్మ స్వామి వారి దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా శుక్రవారం 4 గంటల సమయంలో ఔటర్ రింగురోడ్డులో అగి ఉన్న లారిని అతి వేగంతో డీకొనడంలో ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ సహా ఏడుగురు మరణించారు.మరి కొన్ని గంటల్లో ఇంటికి చేరుకుంటామని అను కుంటున్న తరుణంలో ఈ రెండు కుటుంబాలకు చెందిన ఆరుగురిని మృతు వ్వు కబళించింది. తమ స్వంత ప్రాంతము

సిరిసిల్లలో డ్రైవర్ నివాసముంటున్న సనత్‌నగర్‌లో వారి కుటుంబ సభ్యులు ఒక సారిగా ఉలికి పాటుకు గురై సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఈ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి శంషాబాద్ సిఐ నరేందర్‌రెడ్డి తోపాటు పలువురు పోలీసు అధికారులు సిబ్బంది హుటా హుటిగా సహాయక చర్యలు చేపట్టారు.ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన కొడెం శ్రీనివాస్ బార్య కోడెం శ్వేత 35 తీ వ్ర గాయాలతో చికిత్స కోసం నగరంలోని ఆసుపత్రికి తరలించారు. ఆమే పరిస్థితి కూడా విషమంగానే ఉంది.శుక్రవారం ఉదయం నుంచే యాదగిరి గుట్టలోని లక్ష్మినర్శింహ్మ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఇరు కుటుంభాల వారు ఆలయ పరిసర ప్రాంతాల్లోని స్వర్ణ దేవాలయంలో సెల్ఫీ పోటోలు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రైవర్ అతివేగం వల్లనే ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్లు నిర్దారణకు వచ్చినట్లు తెలుసుతుంది. ఈ రోడ్డు ప్రమాదంపై సీనియర్ అధికారులతో కూడా ప్రత్యేక విచారణ జరుపుతున్నట్లు పోలీసుల

దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారమని, వారి కృషి వల్లనే దేశాభివృద్ధి సాధ్యమవు తుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం హాలు నందు కార్మిక శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్మిక దినోత్స వ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికులు పరిశ్రమలో పని చేస్తేనే సమాజం, దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. చట్ట ప్రకారం పారిశ్రామిక యజమానులు తప్పని సరిగా కనీస వేత్తనాలను చెల్లించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషి చేయాలన్నారు. 14 సంవత్సరాల లోపు వయస్సు గల బాల బాలికలు ప్రమాదకరమైన పరిశ్రమలలో పని చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. యువతను వృత్తి నైపుణ్యం కొరకు అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ నిచ్చి ఉపాది అవకాశాలు మెరుగు పరచవలసినదిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖా ద్వార అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. యజమానులు కార్మికుల సేవలను స్మరించు కుంటూ, వారి హక్కులు మరియు సంక్షేమంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా విశేషమైన సేవల గుర్తింపు గా రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ రెడ్డి కి ఉత్తమ యాజమాన్య అవార్డు, ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. యాదయ్య, మరియు సహాయ కార్మిక అధికారి షేక్ రహమాన్ కు ఉత్తమ అధికారిగా, రక్షి త బాలుడు ప్రత్యేక విభాగ పురస్కారం కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, జడ్పీ సీఈఒ సుదీర్, సహాయ కార్మిక కమిషనర్ వాల్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా

బాధితులకు న్యాయం చేసేందుకు సత్వర కృషి

-జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా

వికారాబాద్, ప్రభాతవార్త : బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా అన్నారు. ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి వారికి భరోసా కల్పించేందుకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులు తమ సమస్యల కోసం ఎప్పుడైనా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా స్వయంగా ఫిర్యాదుదారులను కలిసి వారి ఇబ్బందులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలపై స్పందించిన ఎస్పీ అక్కడికక్కడే సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఫోన్ చేసి కేసుల పురోగతిపై ఆరా తీశారు. చట్ట పరిధిలో ఉన్న సమస్యలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, పూర్తి పారదర్శకతతో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిరక్ష్య్ల చేసినా లేదా వారిని మానసిక, శారీరక ఇబ్బందులకు గురిచేసినా అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి విషయం పై పలు ఫిర్యాదులు అందాయని, ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని కంప్యూటరైజ్ చేసి, ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షి ంచేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు.

లీకేజీ అయినా భగీరథ పైపు దృశ్యం

పైపులైన్ లీకేజీతో వృథాగా నీరు

కలుషితం అవుతుండటంతో గ్రామస్థుల ఆందోళన

ధారూర్, మే 1, ప్రభాత వార్త: ధారూర్ మండల పరిధిలోని నాగారం, మోమిన్ ఖుర్ద్ గ్రామాల మధ్య మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ లీకేజీ కావడంతో తాగునీరు భారీగా వృథా అవుతోంది. గత కొన్ని రోజులుగా పైపులైన్ పగిలి నీరు ఉప్పొంగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ లీకేజీ కారణంగా వేల లీటర్ల రక్షిత మంచినీరు రోడ్ల పాలు అవుతుంది. ముఖ్యంగా లీకేజీ ఏర్పడిన చోట బయటి మట్టి, మురుగునీరు పైపులైన్‌లోకి చేరే అవకాశం ఉండటంతో గ్రామాలకు సరఫరా అయ్యే నీరు కలుషితం అవుతోంది. దీనివల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, పిల్లలు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి, యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేపట్టి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని నాగారం, మోమిన్ ఖుర్ద్ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇంటి నిర్మాణానికి సిమెంట్ పంపిణీ చేసిన సర్పంచ్

తలకొండపల్లి మే1, ప్రభాతవార్త:
తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన భక్తి నరసింహ అనే నిరుపేదకు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ ఉచితంగా సిమెంటు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద వ్యక్తి అయిన బక్కీ నరసింహ ఇంటికి సిమెంటు పనులు చేసుకునేందుకు ఆర్థికంగా లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అతని ఇంటికి సరిపోను సిమెంటును ఉచితంగా అందజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలోని మిగిలిపోయిన నిరుపేద వారందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి ఇప్పిస్తానని, గ్రామంలో గుడిసెలు లేకుండా అందరికీ ఇంటి నిర్మాణం గ్రామంలో గుడిసెలు లేకుండా అందరికీ ఇంటి నిర్మాణం చేపట్టేందుకు చేపట్టేందుకు కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారునికి ఆటోలో సిమెంటు ను పంపిణీ చేయడంతో లబ్ధిదారుడు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మురుగునీటి కాల్వ పనులకు శంకుస్థాపన

తలకొండపల్లి మే1, ప్రభాతవార్త;
తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా మురుగునీటి కాలువ పనుల నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి నూతనంగా ఏర్పాటు చేసే మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాలనుంచి నూకం శేఖర్ ఇంటి వరకు నూతనంగా నిర్మించే మురికి కాల్వ పనులు పూర్తి చేయనున్నట్లు సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. మురుగునీటి కాల్వ లేకపోవడంతో ప్రతిరోజు వివిధ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు రోడ్డుపై మురుగునీటి పోవడంతో ఎంతో ఇబ్బందులకు గురయ్యేవారని, ఈ రోడ్డుపై ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కువగా ఉన్నందున ప్రతినిత్యం వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు వస్తుంటారని, రోడ్డుపై మురుగునీరు పోవడంతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. అతి తొందరలో ఈ కాలువను పూర్తి చేసి గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటీశ్వర్, గ్రామ కార్యదర్శి సత్యం, జిపిఓ మల్లేష్ , మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య , వార్డు సభ్యులు వెంకటేష్ మల్లేశ్వరి జ్యోతి అలివేలు అంజయ్య లత నరసింహ దశరథం శ్రీనివాస్ జంగయ్య మనోహర్ రెడ్డి సురేష్ తదితరులు ఉన్నారు.

కాల్వ పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

సిఎం సహాయనిధి చెక్కు పంపిణి

తలకొండపల్లి మే1, ప్రభాతవార్త:తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండి షకిల్ భార్యకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం నాడు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. గ్రామానికి చెందిన ఎండి షకిల్ భార్యకు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 60 వేల రూపాయల చెక్కు మంజూర అయింది. శుక్రవారం వెల్జాల గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, స్థానిక సర్పంచి వానరాశి రాములమ్మ, నాయకులు ముజఫర్ రహమాన్, వెంకటేష్ ,విజయ్ కుమార్, తుపాను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న నాయకులు

ఘనంగా తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్ఠాపన

తలకొండపల్లి, మే 1,ప్రభాతవార్త: తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల కర్కాస్ తండాలో నూతనంగా తుల్జా భవాని మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. టాస్క్ సిఇఒ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం తుల్జా మాత విగ్రహాన్ని తండాలో నూతనంగా ఆవిష్కరింపడం తండాలో నూతనంగా ఆవిష్కరింపడం అభినందనీయమన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవాన్ని గిరిజనులం దరైకమత్యంతో ఉండి ప్రతిష్టింప చేసుకోవడం, భక్తి మార్గం అలవర్చుకోవడం శుభ పరిణామం అన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన, నిర్మాణానికి తన వంతు 2,60,000 రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి, గోపాల్ ,రవి తోపాటు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.30 వేలు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలి

శివ బాబు డిమాండ్

జవహర్ నగర్, ఏప్రిల్ 1,ప్రభాత వార్త:
కార్మికులందరికీ కనీస వేతనం రూ.30 వేలుగా ప్రభుత్వం నిర్ణయించాలని, అలాగే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ బాబు డిమాండ్ చేశారు.అంతర్జాతీయ మేడే దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, జవహర్ నగర్ బాలాజీ నగర్‌లో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివ బాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కారణంగా కార్మికులు కట్టుబానిసత్వంలోకి నెట్టబడుతున్నారని విమర్శించారు.ఇకనైనా కార్మికులకు కనీస వేతనం రూ.30 వేలుగా నిర్ణయించి, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అలాగే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్‌తో పాటు మున్సిపల్ కార్మికుల నాయకులు పవన్, ప్రేమ్ కుమార్, రామచందర్, ఉపేందర్, ప్రకాష్, వెంకటమ్మ, లక్ష్మి ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు గ్రహీతలకు సన్మానాలు

అలియాబాద్‌లో దళితరత్న అవార్డు గ్రహీతలను సన్మానించి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త:
దళితరత్న అవార్డు గ్రహీతలు ఎర్ర మోహన్‌కృష్ణను, నీరుడు బాలేశ్‌లను మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో అవార్డు గ్రహీ తలకు సన్మాన సభను ఏర్పాటు చేశారు. డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ జయంతి రోజున జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణకు, మాల మహానాడు నాయకులు నీరుడు బాలేశ్‌లకు దళితరత్న అవార్డులు రావటంతో మాల మహా నాడు నాయకులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు నాయకులు కూడ వారిని సన్మానించి సత్కరిం చారు. మాల మహానాడు సంఘాలను బలోపేతం చేయా లని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ఉత్స వాల కమిటీ వైస్‌చైర్మన్ బైండ్ల శ్రీనివాస్, అలియాబాద్ కౌన్సిలర్ కైర గణేశ్, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, స్థానిక నాయకులు వారితో పాటు బిజెపి మండల మాజీ అధ్యక్షులు కైర యాదగిరి, కనుకల కాళీదాస్, సిపిఎం అధ్యక్షులు మేడిపల్లి ప్రకాశ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సన్మానం

కొడంగల్,మే 1ప్రభాతవార్త
మే డే సందర్భంగా కొడంగల్ మున్సిపల్ చైర్మెన్ నందారం ప్రశాంత్,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ శుక్రవారం మున్సిపల్ కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా కొడంగల్ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులు,భవన నిర్మాణ కార్మిక బృంధానికి మే డే శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మున్సిపల్ కార్మికులకు శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు.కార్మికుల కృషి అమోఘమని వారి సేవలను కొనియాడారు.అలాగే కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే కార్మికుల భవనాన్ని రూ.1కోటితో నిర్మిస్తామని మున్సిపల్ చైర్మెన్ నందారం ప్రశాంత్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ శంకర్‌నాయక్ వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవవేడుకలు

శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు టి. వజ్రేశ్ యాదవ్ తదితరులు

.వెంకటాపూర్ శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మే 1, ప్రభాత వార్త: వెంకటాపూర్‌లో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు శుక్రవారం కన్నుల పండుగగా జరిగాయి. పోచారం డివిజన్ వెంకటాపూర్ గ్రామ పరిధిలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన కల్యాణోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్‌లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చింతపంటి సత్యనారాయణ, ఆలయ ఈవో ఎల్. భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులకు శాలువా కప్పి సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కరుణ దయ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు కేంద్రాలుగా ఉంటాయని అన్నారు. ప్రజల్లో భక్తి, విశ్వాసం పెంపొందించుకునేందుకు ఉపయోగపడుతాయని అన్నారు. స్వామి వారి కల్యాణాన్ని దర్శించుకుని పూజలు చేసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఊదారి వేణుగోపాల్, ఎంపీటీసీ బుర్రా వెంకటేశ్ గౌడ్, నీరుడి రామరావు, నాయకులు నీరుడి శ్రీనివాస్ ముదిరాజ్, ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, కోళ్ల యాదగిరి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె. వినోద్, నాయకులు సహదేవ్ గౌడ్, ఆలయ కమిటీ డైరక్టర్ ఊదారి వెంకటేశ్, బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కందుల నవీన్, నీరుడి అశోక్, పోచారం ఐటీ కారిడార్ సీఐ కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీరుడి లక్ష్మీనర్సింహ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

బైక్ దొంగలు అరెస్ట్

మూడు ద్విచక్ర వాహనాల స్వాధీనం

మేడ్చల్, మే 1. ప్రభాతవార్త : వరుసగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను మేడ్చల్ పోలీసులు అరెస్టు చేరి వారి వద్ద మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లాకు చెందిన కడమంచి శ్రీహరి (22), అశోక్ (56)లు కోవిడ్ సమయంలో పరిచయమై సులభంగా డబ్బు
సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనం చేయాలని నిశ్చహిం చుకుని మేడ్చల్ ప్రాంతంలో బైక్‌ల దొంగతనానికి పాల్పడుతున్నారు. పార్క్ చేసిన బైక్‌లను లక్ష్యంగా చేసుకుని వాటి తాళం పగులగొట్టి అపహరిస్తున్నారు. కాగా ఏప్రిల్ 30వ తేదీన బస్ డిపో పరిసరాల్లో బైక్‌పై అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిని పోలీసులు పట్టుకుని తనఖీ చేయగా సరియైన పత్రాలు చూపకపోవడంతో అనుమానం వచ్చి వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో వారు బైక్‌లను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద మూడు బైక్‌లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

కొడంగల్,మే 1ప్రభాతవార్త: ప్రజా పాలన=ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం పట్టణంలోని మురారి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసినట్లు కడా ప్రత్యేక అధికారి వెంకట్ ొండ్డి ఒ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10గంటలకు నిర్వహించే నియోజకవర్గ స్థాయి సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు,మున్సిపల్ కౌన్సిలర్‌లు,మున్సిపల్ చైర్మేన్‌లు,ఇతర ప్రజా ప్రతినిధులు,నియోజకవర్గ స్థాయి అధికారులు,స్వయం సహాయక మహిళా సంఘం సభ్యులు.రైతులు విధిగా హాజరుకావాలని కోరారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ స్థాయి సమావేశం..
దుద్యాల్, మే 01, ప్రభాతవార్త: నియోజకవర్గస్థాయి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" సమావేశం నేడు కొడంగల్ లోని మురారి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు రైతులు కూడా హాజరు కావచ్చు అన్నారు.

745 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ

హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:
నారాయణ సేవా సంస్థాన్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మే 3న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో భారీ ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం నిర్వహిం చనున్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ శిబిరంలో ముందుగా ఎంపికైన 745 మంది దివ్యాంగులకు మొత్తం 815 నారాయణ మాడ్యులర్ కృత్రిమ అవయవాలు, కాలిపర్లు ఉచితంగా అందించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యు లు అవయవాల అమరికతో పాటు, వాటి వినియోగంపై శిక్షణ కూడా ఇస్తారని తెలిపారు.దివ్యాంగుల అవసరాల ను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని అవసరమైన ప్రతి ఒక్కరికీ కృత్రిమ అవయవాలు అందించి, వారు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం మా ముఖ్య లక్ష ్యం" అని తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రశాంత్ అగర్వాల్, అల్కాచౌదరి, మహేంద్రసింగ్ రావత్ తదితరులు

సంస్థ పేట్రన్ అల్కా చౌదరి మాట్లాడుతూ "ఇలాంటి శిబిరాలు దివ్యాంగుల జీవితాల్లో కొత్త ఆశను నింపుతాయి. వారికి స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని కల్పించడం మా ధ్యేయం" అని పేర్కొన్నారు.హైదరాబాద్ ఆశ్రమం హెడ్ మహేంద్ర సింగ్ రావత్ మాట్లాడుతూ,హైదరాబాద్లో ఈ శిబిరాన్ని నిర్వహించడం గర్వంగా ఉంది. లబ్ధిదారులకు ఉత్తమ సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాము" అని తెలిపారు. శిబిర ఇన్చార్జ్ హరి ప్రసాద్ లడ్డా మాట్లా డుతూ, లబ్ధిదారుల ఎంపిక నుండి అవయవాల అమరిక వరకు

వీధికుక్కల రక్తమార్పిడి ఘటనలపై సమగ్ర విచారణ చేయాలి

ఆరుద్రఫర్ యానిమల్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డిమాండ్

హైదరాబాద్, మే 1,ప్రభాతవార్త: హైదరాబాద్‌లో వీధికుక్కలపై రక్తమార్పిడి పేరుతో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆరుద్రఫర్ యానిమల్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసంస్థ ప్రతినిధి హన్మంతరావు మాట్లాడుతూ వీధికుక్కల రక్తాన్ని సేకరించి సాచెట్‌లలో నిల్వ చేసి వ్యాపారం చేస్తున్నారన్న ఆరోప ణలు తీవ్రంగా ఉన్నాయని, ఈ వ్యవహారంపై ఇప్పటికే స్థానికుల సమాచా రం ఆధారంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జంతు హింసకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తమ సంస్థకు వచ్చిన వివరాల ప్రకారం, కొన్ని వెటర్నరీ క్లినిక్‌లు మరియు అనుమానాస్పద బ్లడ్ బ్యాంకులు నిబంధనలు పాటించకుండా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కొన్ని వెటర్నరీ ఆసుపత్రుల్లో కుక్కల నుంచి అధిక మోతాదులో రక్తం సేకరించడం, భారీ డోసుల మందులు ఇవ్వడం, అల్ట్రాసౌండ్ వంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని ఆరోపించారు. ఈచర్యలు జంతువుల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి దుర్వినియోగాలను అరికట్టేందుకు సంబంధిత శాఖలు తక్షణమే జోక్యం చేసుకుని, వెటర్నరీ క్లినిక్‌లు, బ్లడ్ బ్యాంకులపై కఠిన తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇకముందు జంతువులకు ఇటువంటి దయనీయ పరిస్థితులు ఎదురుకాకుండా ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాలకృష్ణ, హరిణి, శివ, ధార తదితరులు పాల్గొన్నారు.

భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త రిమాండ్

సరూర్‌నగర్, మే 1 ప్రభాతవార్త: భార్యను గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేసిన సంఘటనలో నిందితుడైన భర్తను మీర్‌పేట్ పోలీసులు రిమాండ్‌కు పంపారు. బిఎన్‌రెడ్డినగర్ సమీపంలోని టీచర్స్ కాలనీలో నివసిస్తున్న నల్గొండ జిల్లా మర్రిగూడెం మండలం శివన్నగూడెంకు చెందిన నల్లబోతు నర్సింహ (60) తన భార్య వసంత (52) వేరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో గత బుధవారం గొడ్డలితో ఆమెను నరికి చంపిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో కేసును దర్యాప్తు చేస్తున్న మీర్‌పేట్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

కుత్బుల్లాపూర్‌లో కార్మికుడి అనుమానాస్పద మృతి..
నలుగురిపై కేసు నమోదు
పేట్ బషీరాబాద్, మే 1, ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్ పరిధిలోని గోదావరి హోమ్స్ సమీపంలో ఉన్న నిర్మాణ స్థలంలో పనిచేస్తున్న కార్మికుడు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సునీల్ రామ్ (35) కూలీగా పనిచేస్తూ నివసిస్తున్నాడు. ఏప్రిల్ 30 రాత్రి సుమారు 10 గంటల సమయంలో సునీల్ రామ్ తన భార్యతో వ్యక్తిగత విషయాలపై వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో అక్కడ న్యూసెన్స్ సృష్టిస్తున్నాడని సమాచారం రావడంతో సైట్ ఇంజనీర్ ప్రసాద్‌తో పాటు మరికొందరు కూలీలు అతనిపై దాడి చేసినట్లు తెలుస్తోంది. అనంతరం అతన్ని నిర్మాణ స్థలానికి తీసుకెళ్లి కొబ్బరి తాడుతో సిమెంట్ స్తంభానికి కట్టేసి అక్కడే వదిలివేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సునీల్ రామ్ ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తు న్నారు. మే 1 ఉదయం సుమారు 9 గంటల సమయంలో అతని భార్య గమనించి మృతి చెందినట్లు గుర్తించి పోలీసు లకు సమాచారం ఇచ్చింది.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది.

ప్రెస్ క్లబ్‌లో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు
హైదరాబాద్, మే 1,ప్రభాతవార్త:
ఎండాకాలంలో చిన్నారులకు ఆహ్లాదం, ఆనందం అందిస్తూ వారిలో ఉత్సాహం నింపేందుకు ప్రెస్ క్లబ్ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్) నడుం బిగించాయి. ప్రెస్ క్లబ్, శాట్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు జరగనున్నాయి. ఈనెల 6 నుంచి జూన్ 6 వరకు సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు చెస్, క్యారమ్, యోగా, జుంబా, పెయింటింగ్ విభాగా ల్లో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టుల పిల్లలతో సహా చుట్టుపక్కల చిన్నారులు ఈ అవ కాశాన్ని ఉపయోగించుకోవచ్చు. ఆసక్తి ఉన్నవాళ్లు ఈనెల 4వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఎంట్రీలు నమోదు చేసు కోవాలి. మరిన్ని వివరాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మ ధ్య 8374452215 ఫోన్ నంబరులో సంప్రందించాలి.

భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య

కొంపల్లి, మే 1, ప్రభాతవార్త
భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్యకు పాల్పడిన సం ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రాఘవేంద్ర కాలనీ బీరంగూడలో నివసించే మల్లికార్జున్ (34) వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేసే వాడు. ఇతని సొంతం బీదర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం. బ్రతుకుతెరువు కొరకు బీరంగూడకి వచ్చి ఆటో డ్రైవర్‌గా పనిచేసేవాడు. 2012 సంవత్సరంలో తెలిసిన వారి ద్వారా అశ్విని అనే యువతిని వివాహం చేసుకున్నాడు. ఒక సంవత్సరం పాటు వారి కాపురం సజావుగానే జరిగినప్పటికీ అనంతరం క్రమేపి దంపతులు ఇద్దరి మధ్య మనస్పర్థలు పెరుగుతూ వచ్చాయి. వీరికి ఇద్దరు పిల్లలు. మల్లికార్జున్ తల్లి పేరున ఉన్న 4 ఎకరా ల వ్యవసాయ భూమిని విక్రయించి డబ్బు తీసుకురమ్మంటూ అశ్విని పలుమార్లు భర్త మల్లికార్జున్‌తో గొడవ పడుతూ వచ్చేది. ఈ కారణంగా కుటుంబంలో చాలా కాలం నుండి గొ డవలు జరుగుతున్నాయి. అలాగే అశ్విని ఒ ప్రైవేట్ పరిశ్రమ లో డ్యూటీకి వెళ్ళేది. డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా ఇంటికి సమయానికి తిరిగి రాకుండా బయట గడిపేది. దీంతో మల్లికార్జున్ పలుమార్లు అశ్విని ఈ విషయమై మందలించా డు. అయితే బయట తిరగడం తన ఇష్టం అంటూ అశ్విని భర్త మల్లికార్జున్‌ను దబాయించేది. ఇదిలా ఉండగా కొంతకాలం క్రితం మల్లికార్జున్ కొంత నగదు సర్దుబాటు చేసుకుని జీవనో పాధి కొరకు కొత్త ఆటో ట్రాలీని కొనుగోలు చేశాడు. కొంత నగదు ఇచ్చి ఫైనాన్సర్ ద్వారా ట్రాలీ కొనుగోలు చేశాడు. ఇది నచ్చని అశ్విని పలుమార్లు భర్తతో గొడవ పడేది ఊర్లో పొలం అమ్మి డబ్బు తీసుకు రమ్మన్న తీసుకురావడం లేదు ట్రాలీ అమ్మి డబ్బు ఇవ్వమన్నా ఇవ్వడం లేదంటూ భర్తతో తరచూ గొడవకు దిగేది. అశ్వినికి మద్దతుగా అశ్విని మేనత్త సిద్ధమ్మ, అశ్విని సోదరుడు శివ, మేనమామ సంగయ్య, అశ్విని సోదరి ప్రియ వీరు ఒక జట్టుగా ఏర్పడి తరచూ మల్లికార్జునుని మానసికంగా వేధించేవారు. గత నెల 30న ఇదే విషయమై అశ్విని బంధువులు సిద్ధమ్మ, బావమ్మర్ది శివ, మరదలు ప్రియ, అశ్విని మేనమామ సంగయ్యలు మల్లికార్జున్‌తో తీవ్రమైన వాగ్వివాదానికి దిగి మల్లికార్జున్‌పై దాడి చేసి కొట్టారు. తనకు జరిగిన అవమానంపై మృతుడు మల్లికార్జున్ సెల్ఫీవీడియోలో తన బాధను వివరిస్తూ తన సోదరుడికి రికార్డును పంపించా డు. తరచూ తన భార్య తరపు బంధువులు తనను వేధిస్తూ ఉండడంతో మల్లికార్జున్ తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. దీంతో మల్లికార్జున్ శుక్రవారం ఉదయం బాచుపల్లిలోని మమ త ఆసుపత్రి సమీపంలో తన ట్రాలీకి ఉన్న హుక్కికి నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భార్య వారి బంధువులు తనను డబ్బు కోసం తరచూ వేధిస్తున్నారని మల్లికార్జున్ తన సోదరుడైన నీలకంఠకు చెప్పుకొని బాధప డేవాడు. స్థానికుల సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి పోస్టుమార్టం నిమిత్తం మల్లి కార్జున మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకంపై ప్రభుత్వం కుట్రలు

-3న జివో నెంబరు 7 ప్రతులు దగ్ధం
-జూన్‌లో విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధం

సైఫాబాద్, మే 1 ప్రభాతవార్త: విద్యార్థుల ఫీజుల రీయం బర్స్‌మెంట్ పథకంపై రాష్ట్ర ప్రభుత్వ కుట్రలను వ్యతిరేకిస్తూ ఈ నెల 3వ తేదీన జివో నెంబరు 7 పత్రుల ను దహనం చేసి ఎక్కడికక్కడ నిరసనలు, ధర్నాలు చేయాలి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించ కపోతే జూన్ మొదటి వారంలో లక్ష మంది విద్యార్థులతో హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధనం చేస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ తాము ఎన్నో పోరాటాలు చేసి ఫీజుల రీయంబ ర్స్‌మెంట్ పథకాన్ని సాధిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆరోపిం చారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే ఈ పథకాన్ని రద్దు చేయాలని ఆయన సవాల్ విసిరారు. విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకోవాలన్న హైకోర్టు తీర్పుకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. ఉన్నత విద్యను పేద విద్యా ర్థులు అభ్యసించకుండా ప్రభుత్వం దూరం చేస్తున్నదని, విద్యార్థుల ఖాతాల్లోకి ఫీజులు చెల్లిస్తామన్న ప్రభుత్వ నిర్ణ యిం అవివేకమని ఆయన విమర్శించారు. ఫీజుల రీయం బర్స్‌మెంట్‌పై ప్రభుత్వం డొంక తిరుగుడు మాటలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

ఈ పథకంపై తాము కూడా కోర్టుకు వెళతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి బిసిలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయాలని జాజుల డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నాయ కులు విక్రమ్‌గౌడ్, మహేష్, బత్తిని రాజు, మల్లేష్ తదిత రులు పాల్గొనగా, ఎరుకల యతీశ్వర్‌గౌడ్‌ను సంఘం జెఎసి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఆయన నియమించారు.

నేడు ప్రజాపాలనపై సమావేశం

జిల్లేడు చౌదరి గూడెం, మే 1,(ప్రభాతవార్త): షాద్‌నగర్ నియోజకవర్గస్థాయిలో శనివారం ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. షాద్నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డుసభ్యులు ఆయా శాఖల అధి.కారులు పాల్గొనాలని ఆయన సూచించారు. సమావేశం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుంది అని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలనలో అందరికీ సంక్షేమ పథకాలు

కాంగ్రెస్‌లో చేరిన కొమరబండ సర్పంచ్ పద్మమ్మగోపాల్

చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కొమరబండ సర్పంచ్ కుక్కల పద్మమ్మగోపాల్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి.

షాబాద్, మే 1, ప్రభాతవార్త : ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామ సర్పంచ్ కుక్కల పద్మమ్మగోపాల్ ఇటీవల ఇండిపెండెంట్‌గా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన వారు శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మమ్మగోపాల్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వ ప్రజాపాలన విధానాలను చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, పార్టీలో చేరిన గ్రామస్తులు జంగం బసిలింగం, చిన్నశేఖర్, హరీష్, జంగయ్య, రాము, నాయకులు ధర్మబిక్షం, అంజయ్య, రాములు, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి,నవగ్రహ కార్యక్రమాల నిర్వహణకోసం సర్పంచ్ విరాళం అందజేత

పూడూరు, మే 1, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో జరిగే బొడ్రాయి,నవగ్రహ కార్యక్రమాల నిర్వహణ కోసం శుక్రవారం గ్రామసర్పంచ్ భూపతిరెడ్డి సొంతంగా రూ.50వేలు ,ఉపసర్పంచ్ నాగమణి రూ.21వేల నగదును ఆలయ కమిటికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవచింతన కోసం కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సి గోపాల్‌రెడ్డి, సోమిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, రాజీవ్‌రెడ్డి, అనంతరెడ్డి, బుచ్చిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలం రేగడి మామిడిపల్లిలో బొడ్రాయి,నవగ్రహ కార్యక్రమాల నిర్వాహణకోసం సర్పంచ్ భూపతిరెడ్డి ఆలయకమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దృశ్యం

అలియాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా వెంకట్‌రెడ్డి

..స్వాగతించి అభినందనలు తెలిపిన
..మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి
..బదిలీ అయిన కమిషనర్ చంద్రశేఖర్‌కు వీడ్కోలు..సన్మానం

శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త: అలియాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా వెంకట్‌రెడ్డి నియమితులై మున్సిపల్ ఆఫీస్‌లో బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన మల్కాజ్‌గిరి మున్సిపల్ జోనల్ ఆఫీస్‌లో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి అలియాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి నూతన కమిషనర్ వెంకట్‌రెడ్డిని అభినందించి సన్మానించారు. అదే విధంగా గత 11నెలలుగా అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేసి బదిలీ అయిన చంద్రశేఖర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలియాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా వెంకట్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించగ స్వాగతించి అభినందించి సన్మానించి మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి దృశ్యం

రావల్ కోల్‌లో మైనింగ్‌ను రద్దు చెయ్యాలి

మేడ్చల్ తహసీల్దార్ భూపాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న రావల్‌కోల్ గ్రామ నాయకులు

మేడ్చల్, మే 1. ప్రభాతవార్త : ఎల్లంపేట మున్సిపల్ పరిధి రావల్‌కోల్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 111లో మంజూరు చేసిన క్వారీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు మేడ్చల్ తహసీల్దార్ భూపాల్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని కాళేశ్వరం శామీర్‌పేట లింక్ కెనాల్‌కు అతి సమీపంలో మైనింగ్ ప్రాంతం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ భారీ పేలుళ్లు జరపడం వల్ల కాలువ నిర్మాణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, తద్వారా హైదరాబాద్ నగరానికి జరుగుతున్న తాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. మైనింగ్ అనుమతి పొందిన ప్రాంతం రెసిడెన్షియల్ జోన్ 1కు ఆనుకుని ఉందని, ఇప్పటికే గ్రామంలో ఉన్న ఎనిమిది క్రషర్ల వల్ల ప్రజలు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కొత్తగా మరో క్వారీకి అనుమతి ఇవ్వడం వల్ల పర్యావరణం మరింత దెబ్బతింటుందని ఆరోపించారు. అంతేకాకుండా, ఈ ప్రాంతంలో వెయ్యికి పైగా నెమళ్లు ఉన్నాయని, అనుమతులు పొందే సమయంలో ఈ వాస్తవాలను కావాలనే మరుగున పరిచారని వినతిపత్రంలో పేర్కొన్నారు .ఆరు వేల మంది జనాభ ఉన్న గ్రామంలో గత 4 సంవత్సరాల క్రితం కేవలం 50 మందితో తూతూమంత్రం గా ప్రజాభిప్రాయ సేకరణ జరిపి అనుమతులు పొందడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నుండి యూనివ ర్సిటీ తీసుకోకుండా అధికారులు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు, ఈ మైనింగ్ కు పక్కనే ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయని, వెంటనే ఈ పనులను ఆపాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, పూడూర్ సొసైటీ మాజీ చైర్మన్ దుందిగాళ్ల ప్రభాకర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు మామిండ్ల వెంకటేష్, నరేష్, సాయిలు, మామిండ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాయిలాపూర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

మట్టి ఆరోగ్య నిర్వహణపై రైతులకు అవగాహన

మేడ్చల్, మే 1. ప్రభాతవార్త : మేడ్చల్ డివిజన్ పరిధిలోని రాయలాపూర్ గ్రామంలో భారత వరి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో మట్టి ఆరోగ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ నేలను తామే సులభంగా పరీక్షి ంచు కునేందుకు భారత వరి పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన ప్రత్యేక మట్టి పరీక్ష కిట్‌ను రైతులకు పరిచయం చేశారు. ఈ కిట్ ద్వారా భూమిలోని పోషక స్థాయిలను గుర్తించి, సరైన ఎరువుల వినియోగంపై శాస్త్రీయ నిర్ణయాలు తీసుకునే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త బ్రజేంద్ర తన బృందంతో కలిసి మట్టి పరీక్ష కిట్ వినియోగంపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా భారత వరి పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన ఒక్కొక్కటి 30 మట్టి పరీక్ష కిట్లను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సలహాదారు చీర్ల చంద్రశేఖర్, రాయలాపూర్ మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వెల్జాల్ పాఠశాలను పరిశీలించిన విద్యా కమిషన్ చైర్మన్

తలకొండపల్లి మే1, ప్రభాత వార్త; తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి పరిశీలించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు వెల్జాల్ ఎంపిక కావడంతో పి ఎం శ్రీ ఉన్నత పాఠశాల, ఒక పాఠశాల, ప్రాథమిక పాఠశాలతో పాటు మైదానాన్ని పరిశీలించారు. ఒకే కాంపౌండ్ లో ఎకరాల స్థలం విషయమన్నారు. వచ్చేనెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు సంబంధించిన ప్రతిపదనలను ప్రభుత్వం వెల్లడిస్తుందని తెలిపారు. వచ్చే నెలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్జాల్ పేరును సూచిస్తూ ప్రతిపాదనలు పంపడంతోనే ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్లో మంజూరు చేసిందని చెప్పారు. 15 కోట్లతో 70 తరగతి గదులు, ఇతర వసతి గదులు, మరో 3 కోట్లతో బస్సులు ఇతర సౌకర్యాలను చెప్పారు. వెల్జాల్ పరిసర గ్రామాల పరిస్థితి, మండలంలో వివరాలను మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ వివరించారు. కార్యక్రమంలో వానరాశి వెంకటేష్, శివ విజయ్ కుమార్, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యుడు ముజ్జుబురెహమాన్ పాల్గొన్నారు.

దుద్యాల్‌లో భూసేకరణ సర్వే

దుద్యాల్, మే 1, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని 363 సర్వే నెంబర్ లో సోమవారం నాడు పారిశ్రామిక వాడ భూసేకరణలో భాగంగా ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించనున్నట్లు తహసిల్దార్ కిషన్ తెలిపారు. 363 సర్వేనెంబర్ లో గల పట్టాదారులు కాస్తుదారులు సర్వే అధికారులకు తమ భూమి హద్దులను చూపించాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులు మాట్లాడుతూ అభివృద్ధికి సహకరిస్తాం.. కానీ లగచర్లకు మించిన పరిహారం ఇవ్వాలని, పరిహారం ప్రకటించిన తర్వాతనే సర్వే చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన హనుమంతరావును సన్మానిస్తున్న మహేశ్‌గౌడ్

హనుమంతరావుకు మహేశ్‌గౌడ్ సన్మానం

ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త: ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నేత–మాజీ ఎంపి వి.హనుమంతరావును మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ సన్మానించారు. ఈమేరకు శుక్రవారం గాంధీభవన్‌లో విహెచ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న విహెచ్ వెనుకబడిన, ఎస్సీ, ఎస్టీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని ఆయన పార్టీకి అందిస్తున్న సేవలను అధిష్టానం, సిఎం రేవంత్‌రెడ్డి గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా (బీసీ సంక్షేమం, అభివృద్ధి) నియమిస్తూ రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం పట్ల మహేశ్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కొమురవెల్లి ఉత్సవ కమిటీ సభ్యులు మెరుగు నరేశ్‌గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, వేముల మణిశరణ్‌గౌడ్, వేముల వంశీగౌడ్, డొంకెన శివగౌడ్, గోడళ్ల ప్రశాంత్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

కెటిఆర్‌ను కలిసిన సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు అజయ్

కుల్కచర్ల,మే,1 ప్రభాతవార్త: సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు అజయ్ నాయక్ పుట్టిన రోజ సందర్బంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండట్ కల్వకుంట్ల తారక రామారావును శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి. పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్బంగా కెటిఆర్ సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు అజయ్ నాయక్‌కు శాలువతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దాస్య నాయక్ తాండ సర్పంచ్‌కవిత రాజు నాయక్, అల్లాపూర్ సర్పంచ్ శివి బాలునాయక్ కెటిఆర్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భం గా వారితో పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, అవసరమైన చర్యలు, ప్రజాసంక్షేమ కార్యక్రమాల బలోపేతం, వివిధ సామాజిక వర్గాల అవసరాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

కెటిఆర్‌ను కలిసి సేవాలాల్ సేన నాయకులు, సర్పంచులు

దోస్త్ వెబ్ ఆప్షన్ ప్రారంభం

వికారాబాద్, ప్రభాతవార్త : వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ఆన్లైన్ వెబ్ ఆప్షన్స్ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పివి గీతాలక్ష్మీ పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీలో ప్రవేశానికి మే 8 వ తారీకు వరకు వెబ్ ఆప్షన్స్ లో, దోస్త్ ఆన్లైన్ కోడ్ 12815 ద్వారా బి ఏ ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, ఉర్దూ మీడియం, బిఎస్సీ ఫిజికల్ సైన్స్, బిఎస్సి లైఫ్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం, బికాం కంప్యూటర్స్ ఇంగ్లీష్ మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో జాగ్రత్త వహించి విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ నమోదు ప్రక్రియను మొదటి విడతలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రాధాన్యత ఇచ్చి సద్వినియోగం చేసుకోగలరని ఆమె కోరారు.

నందిగామ మండలం మేకగూడలో మేడే వేడుకల్లో పాల్గొన్న నాట్కో ఫార్మా మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు.

ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎర్ర జెండాను ఆవిష్కరిస్తున్న ఎఐటియుసి నాయకులు జయచంద్ర, ఈశ్వర్

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు దుబ్బ చెన్నయ్య

చేవెళ్లలో మేడే ఉత్సాహం

సఫాయి కార్మికులకు సన్మానం చేస్తున్న సర్పంచ్,తదితరులు

గుండ్లపోచంపల్లిలో పారిశుధ్య కార్మికులను సన్మానించిన నాయకులు

మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

కేశవరంలో మేడే సందర్భంగా ఎర్ర జెండాను ఆవిష్కరించిన మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్,పాల్గొన్న కౌన్సిలర్ బి.మల్లేశ్‌యాదవ్, పలువురు నాయకుల దృశ్యం

నందిగ్రామంలో మేడే వేడుకలు

నందిగామ, మే1, ప్రభాతవార్త:నందిగామ మండల పారిశ్రామిక వాడలో శుక్రవారం ప్రపంచ కార్మికదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మేకగూడలో నాట్కో ఫార్మ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ట్రెజరర్ కే శేఖర్, సత్యం రెడ్డి, ఆర్ పాండులు ఉన్నారు. ఐఎన్టియూసీ కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి కోర్ర దశరథ్ నాయక్ మేడే జెండాను ఎగురవేశారు. నాట్కో ఫార్మ కెమికల్ డివిజన్ ఎంప్లాయిస్ యూని యన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రాజు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, నందిగామ సిఐటియు మండల కన్వీనర్ నరసింహులు, హరికుమార్, శ్రీశైలం , కోటేశ్వర రావు, గణేష్, శ్రీకాంత్, సతీష్ ,సుబ్బారావు, రమేష్, వెంకట్రావు, మల్లేష్ ,మధు, ఆలీ కిరణ్ ,యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో పతాకావిష్కరణ, ర్యాలీ

ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో శుక్రవారం కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు వేర్వేరుగా మేడే కార్యక్రమాలను నిర్వ హించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అరుణ పతాకాన్ని కార్మిక యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద, వార్డు కార్యాలయాల ముందు, డిసిఎం డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, కార్మికులు ఎర్ర జెండాలను ఎగురవేశారు. ఘట్‌కేసర్, సామాజిక ఆసుపత్రి, శివారెడ్డిగూడ, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, ఎదులాబాద్, ఘణాపూర్, పవర్‌గ్రిడ్, మర్రిపల్లిగూడ, మాదారం, అవుషా పూర్, అంకుశాపూర్ హెచ్‌పిసిఎల్ వద్ద జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు జరిపారు. ఎఐటియుసి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎదులాబాద్ రోడ్డుమీదుగా ఘట్ కేసర్ సర్కిల్ కార్యాలయం వరకు ర్యాలీ జరిపి కార్మికుల సంక్షేమంపై నినాదాలు చేశారు. హక్కుల సాధనకు కార్మికులు సంఘటితంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. పవర్‌గ్రిడ్, గట్టుమైసమ్మ డిసిఎం డ్రైవర్లు, 11 చోట్ల సిఐటియు జెండాలను ఎగురవేశారు. సిఐటియు నాయకులు, కార్మికులతో కలిసి పట్టణంలో ర్యాలీ జరిపారు. సిఐటియు జిల్లా నాయ కులు చింతల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే ఉత్సవాలు

తలకొండపల్లి, మే1, ప్రభాతవార్త: తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని గట్టు ఇప్పలపల్లి, తలకొండపల్లి గ్రామాల్లో సిఐ టియు జెండా ఎగురవేసి ఉత్సవాలు జరిపారు. సిపిఎం నాయ కులు దుబ్బచెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలను మండలపరిధిలోని గట్టు ఇప్పలపల్లి, తలకొండ పల్లి వెల్జాల్ పడకల్ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుబ్బ చెన్నయ్య, కొమ్ము చెన్నయ్య, స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ, సిపిఎం నాయకులు కొమ్ము చెన్నయ్య, జర్నలిస్ట్ సంఘం బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పోతుగంటి కృష్ణ మాదిగ, ముదిరాజ్ సంఘం నాయకులు యాదయ్య తోపాటు అమాలి సంఘం, గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజన కమిటీల నాయకులు గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజన కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఎఐటియుసి సంయుక్తంగా పిలుపు

చేవెళ్ల, మే 1, ప్రభాతవార్త : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థ పై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పిలుపునిచ్చారు. నేడు చేవెళ్ల లోని భూ పోరాట కేంద్రంలో నిర్వహించిన 141 వ మే డే ఉత్సవాలు ఎఐటియుసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ సరిగ్గా 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని దాని స్థానంలో 29 చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ఆప్కో విధానాన్ని కేటాయించాలని అదే విధంగా కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ గ్రాటివిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ మండల పార్టీ కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా ఐక్యంగా హక్కుల కోసం పోరాటం చేయాలి....

అల్లి దేవేందర్

సిఐటియు ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రం లో మేడే సందర్భంగా జెండాను ఎదురవేయడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారం సిఐటియు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాల చందు చేవెళ్ల మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి నరేష్ సిహెచ్ నరేష్ ఉపాధ్యక్షులు జనార్ధన్ సాయిలు వెంకటయ్య శ్రీను మహేందర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల సేవలు వెలకట్టలేనివి

-మేడే సంధర్భంగా పంచాయతీ కార్మికులకు ఘనంగా సన్మానం

దౌల్తాబాద్, మే 1,ప్రభాతవార్త:

సఫాయి కార్మికుల సేవలు వెలకట్టలేనివని దౌల్తాబాద్ సర్పంచ్ బి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామానికి అంకితభావంతో సేవలందిస్తున్న సఫాయి కార్మికులకు సర్పంచ్ బి.శ్రీనివాస్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ స్వచ్ఛతలో సఫాయి కార్మికుల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ఎండనక, వాననక వారు పడుతున్న కష్టానికి, వృత్తి పట్ల వారికి ఉన్న నిబద్ధతకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సేవలు ఎప్పటికీ అమూల్యమైనవని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

మేడ్చల్, మే 1. ప్రభాతవార్త : మే డే సందర్భంగా డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి డివిజన్ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమా నికి విచ్చేసిన గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ కార్మికులను శాలువాతో సత్కరించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులు, డివిజన్ పరిసర ప్రాంతాలను నిత్యం శుభ్రం చేస్తూ చెత్త లేకుండా చేస్తున్న పారిశుధ్య కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. అనునిత్యం వారు పని చేయడంతోనే పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతోనె మనం రోగాల బారిన పడకుండా జీవిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్, లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కమిటి డైరెక్టర్ బండారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

అపారెల్ పార్కులో...

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గుండ్ల పోచంపల్లిలోని అప్పెరల్ పార్కులో ఐఎన్‌టియూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు కావేరి శేఖర్, అమరం సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్ల మోహన్ ముదిరాజ్, మహిపాల్ రెడ్డి, బట్టికాడి విజయ్ కుమార్ ముదిరాజ్, శ్రీరంగవరం నవీన్ కుమార్ ముదిరాజ్, కార్మికులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఘనంగా మే డే

మేడ్చల్, మే 1. ప్రభాతవార్త : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడ్చల్‌లో సీఐటియూ మేడ్చల్ మండల కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియూ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ రాజకీయ జెండాలు, రంగులు మారుతున్నాయి కాని పాలకుల విధానాలు మారడం లేదని. పేదలు, కార్మికుల జీవితాలు మాత్రం మారడంలేదని అన్నాడు. ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే మన జీవితాల్లో వెలుగులు నింపుకోగలమని మేడే రుజువు చేసిందని తెలిపాడు. మేడే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరాడు.

ఈ కార్యక్రమంలో సిఐటియూ మేడ్చల్ మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ రావ్, రమేష్, మండల నాయకులు కొమురయ్య, భాగ్య ,నర్సింహా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండాల ఆవిష్కరణలు

శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మేడే) వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో మేడే వేడుకలను కార్మిక నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శామీర్‌పేట మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర నాయకులు డిజి సాయిలుగౌడ్ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో సిపిఐ మండల కార్యదర్శి టి.రాములుగౌడ్ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. దీనిలో కేశవరం కౌన్సిలర్ బి.మల్లేశ్‌యాదవ్ పాల్గొని కార్మికులను అభినందించారు. అదే విధంగా అలియాబాద్ గ్రామంలో సిఐటియు మండల నాయకులు ఎం.కిష్టప్ప ఆధ్వర్యంలో మేడే సందర్భంగా సిఐటియు ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట డివిజన్ స్థానిక పాత గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద మేడే సందర్భంగా ఎర్ర జెండాను ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు పాల్గొని ఆవిష్కరించారు. కార్మికుల హక్కులను కాపాడుతూ పనికి సమాన వేతనం కోసం పోరాడుతున్నట్లు తెలిపారు. దీనిలో ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీకాంత్, మండల నాయకులు నాగరాజు, కృష్ణ, పోచయ్య, ఎల్లం, గిరి రాజు, సుకున, కమలమ్మ, యాదమ్మ పలువురు కార్మికులు పాల్గొన్నారు. శామీర్‌పేట మెయిన్ రోడ్డు వద్ద పలు చోట్ల మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్ మేడే సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. మేడేను కార్మిక రంగ నాయకులు అందరు ఉత్సాహంగ సంతోషంగా జరుపుకున్నారు. మేడే కార్మికులకు పండుగ రోజు అని హక్కులను సాధించుకున్న రోజు అని భావిస్తూ ఉత్సాహంతో మేడే వేడుకల్లో పాల్గొన్నారు.

ఓటును మ్యాపింగ్ చేయించుకోండి

-తహసిల్దార్ కిషన్ సూచన

దుద్యాల్, మే 1, ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్రతి ఓటరు తమ ఓటును మ్యాపింగ్ చేయించుకోవాలని తహసిల్దార్ కిషన్ సూచించారు. 2002లో నమోదు అయిన ఓటర్‌లిస్ట్ ప్రామాణ కంగా ఓటు మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, 2002లో ఓటు ఉన్న వారు నేరుగా మ్యాపింగ్ చేయ బడతారన్నారు. వారి పిల్లలు ఇదివరకే ఓటరుగా నమోదు అయిన వారు తల్లిదండ్రుల ఓటుద్వారా మ్యాపు చేయబడతారన్నారు. 2002 తర్వాత ఓటరుగా నమోదు అయ్యి కోడలిగా వచ్చినవారు, కోడలిగా వెళ్లినవారు తమ తల్లిదండ్రుల లో ఒకరి 2002 యొక్క పిఎస్ నంబర్, సీరియల్ నెంబర్ తమ తమ బిఎల్వోలకు ఇచ్చి ఓటునుమ్యాప్ చేయించుకోవాలన్నారు . దేశంలోని అన్నిరాష్ట్రాలలో మ్యాపింగ్ ప్రక్రియ జరుగుతుందని, మ్యాపింగ్ చేసుకోకపోతే ఓటు డిలీట్ అయ్యే అవకాశం ఉందన్నారు.

డబుల్ ఓట్లు ఇతర ప్రాంతాల రాష్ట్రాలలో ఓటర్లుగా నమో దు అయినవారు తమ ఓటు ఎక్కడ ఉండాలో మీరేచెప్పి మ్యాపింగ్ చేయించుకోవాలని, ఎస్ఐఆర్ కి సహకరించి బోగస్ ఓట్ల తొలగింపు మరియు పారదర్శక ఓటర్ లిస్ట్ నమోదుకు సహకరించాలని కోరారు..

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DIST, AT: HAYATHNAGAR.
O.S. No. 221 OF 2026

BETWEEN:
1). Dareddy Bagyamma W/o. Late Dareddy Malla Reddy, Age: 75 years, Occ: House Wife.
2). Dareddy Balamani D/o. Late Dareddy Malla Reddy, Age: 24 years, Occ: Student, All are R/o. H. No. 2-53, Pedda Amberpet (V), Abdullapurmet (M), Ranga Reddy Dist., T.S.
... PLAINTIFFS

AND

1). The Tahsildar (Mandal Revenue Officer), Abdullapurmet Mandal, Ranga Reddy District.
... DEFENDANTS

To,
All Concerned

That the Plaintiffs filed the above suit seeking for the relief of declaration to declare themselves as the owners and legal heirs of Late. Sri. Dareddy Malla Reddy, pertaining to the following schedule property and as such if any other person(s) had any right or interest or title to the schedule property he/they can come and attend either in person or though their Advocate duly instructed by them on **05.05.2026** before the above said Hon'ble Court without fail. If he/they do(es) not attend the above said Hon'ble Court on that date, the said Suit will be decided in their absence. Hence this Notice.

SCHEDULE PROPERTY

All that the Plot no.31,(Western Part), admeasuring 120 Sq. Yards (100.33 Sq. Meters) in Survey No 499 & 501, of Pedda Amberpet village, Old Hayathnagar Mandal, New Abdullapurmet Mandal, Ranga Reddy District,and bounded by: North : Plot No. 38. South : 25 Feet Road East : Plot No. 31 (Eastern Part). West : Plot No.30.

By order of the Court

Sd/- T. EESHWAR GOUD
G BHARGAVI
ADVOCATES

Beside Hayathnagar Bus Depot, Hayathnagar Court, R.R.District, Telangana.
Ph: 8297197166.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నేతలు

దళారులను నమ్మి మోసపోవద్దు

కుల్కచర్ల,మే,1 ప్రభాతవార్త: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలోవరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు ధాన్యం పూర్తిగా ఆరబెట్టి కేంద్రానికి తీసుకురావాలన్నారు. ధాన్యం తీసుకొచ్చిన రోజే పూర్తి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. తేమ శాతం పరిశీలించి, ధాన్యం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజిలయ్య, బ్లాక్‌బి అధ్యక్షులు భరత్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు వెంటయ్య గౌడ్, పిరంపల్లి సర్పంచ్ గడ్డం వెంటకయ్య, సినియర్ నాయకులు కృష్ణరెడ్డి, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, మాజి ఎంపిటిసి ఆనందం, ఎపిఎం శ్రీనివాస్ రెడ్డి, సిసి వెంకటయ్య, మహిళ సంఘాల సభ్యులు వార్డు సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధం అవ్వండి

జిల్లేడు చౌదరిగుడ, మే 1,(ప్రభాత వార్త): మే డే స్ఫూర్తి తో ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికె ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అన్నారు. శుక్రవారం జిల్లేడు చౌదరి గూడ మండలంలో మే డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని ముఖ్య కూడలిలో జెండా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం అయన మాట్లా డుతూ 8 గంటల పని దినం కోసం అమెరికా అగ్రరాజ్యం లోని చికాగో నగరంలో కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తే వేలాదిమంది కార్మికులను

తుపాకులతో కాల్చి చంపింది అప్పటి అమెరికా ప్రభుత్వమని ఆయన తెలిపారు. రక్తంలో తడిచిన ఎర్రగుడ్డాలని నేడు ఎర్రజెండాలుగా ప్రపంచవ్యాప్తంగా ఆ స్ఫూర్తి దాయకంగా నేటికీ కార్మిక లోకం జరుపుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా ఎన్నో పోరాటాలు నిర్వహించి ఎన్నో చట్టాలను హక్కులను తీసుకువచ్చింది ఏఐటీయూసీ సంఘం అని ఆయన తెలిపారు. 40 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి అమలుపరుస్తున్న పరిస్థితి నేడు కార్మిక కర్షక వ్యతిరేక బిజెపి ప్రభుత్వమని ఆయన దుయ్యబట్టారు. ఆదానికి అంబానీలకు లక్షలాది కోట్లను ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పి వారికి ఎర్రతివాచీపరిచి దేశాన్ని దోసుకోండి దాసుకోండి ఎన్నికల సమయంలో మా పార్టీ ఖర్చులకోసం నిధులు ఇవ్వండి అని కమిటీమెంటుతో నేడు ఆదాని అంబానీ సలహాల మేరకే బిజెపి ప్రభుత్వం భారతదేశంలో పాలన సాగిస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం లేదు మధ్యాహ్న భోజన కార్మికులకు కానీసవేతనం లేదు పిఎఫ్ లేదు ఈఎస్ఐ లేదు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకుండా వేట్టి చాకిరి చేయించుకుంటున్నారు. మోడీ ప్రభుత్వం అని ఆయన మండిపడ్డారు ప్రభుత్వం మీద ప్రజలకు వ్యతిరేక వచ్చినప్పుడల్లా ప్రజలను పక్కదారి పట్టించడానికి అనేక రకమైన ప్రయత్నాలు చేస్తుంది మోడీ ప్రభుత్వం అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి షబ్బీర్ బాల్‌రాజ్ మధ్యాహ్నభోజన కార్మిక యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి చోటే మియా శివకల రాధా లక్ష్మి శ్రీ రాములమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ వీరేశం తో పాటు రమేష్ పాపయ్య బికేఎంయు మండల అధ్యక్షులు లింగం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అంకుశాపూర్‌లో శుక్రవారం భవన నిర్మాణ రంగ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా పాత గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్మికశాఖ అధికారులు ఏర్పాటు చేసిన శిబిరంలో కార్మికులకు ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు. అంకుశాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు కప్పరగళ్ల కరుణాకర్ శిబిరాన్ని సందర్శించి కార్మికులతో కార్మికులు గుర్తింపు కార్డులు తీసుకోవాలని సూచించారు.

భవన నిర్మాణ కార్మిక గుర్తింపు కార్డు ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షల ప్రమాదభీమా, రూ.2 లక్షల సాధారణ భీమా ఇతర ప్రయోజనాలు ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు అంకుశాపూర్, అవుషాపూర్‌లో దాదాపు 300 మందికి సాధారణ, 10 మందికి పెళ్లి కానుక, 20 మందికి ప్రసూతి కానుకలకు సంబంధించిన డబ్బులు ఇప్పించడం జరిగిందన్నారు. కార్మికులకు చేయూత నిచ్చేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కప్పరగళ్ల రాజు, పాండాల శ్రీను, పాండాల రవి, కొనింటి నర్సింహ్మ, గోరకంటి రాము తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం

కుల్కచర్ల,మే,1 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మండలకేంద్రంతో పాటు ఆయ గ్రామాలలో లబ్ధి దారులకు మంజురైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని శుక్రవారం గృహ ప్రవేశాలు నిర్వహించారు. ఈ గృహప్రవేశాలకు స్థానిక నాయకులతో కలిసి వారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న నేతలు

ఈ సందర్భంగా మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌బి అధ్యక్షులు భరత్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు వెంటయ్య గౌడ్, వార్డ సభ్యులు వెంకటేష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించాలి

రైతువేదికలో శాస్త్రవేత్తల సూచనలు

రైతు సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

షాబాద్, మే 1, ప్రభాతవార్త : రైతులు పంటలు సాగు చేసే ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని, భూమి పరిస్థితులను బట్టి పంటలను ఎంపిక చేసుకొని సాగు చేయాలని శాస్త్రవేత్తలు డాక్టర్ భద్రు, డాక్టర్ కిరణ్‌బాబు, షాబాద్ వ్యవసాయ అధికారి (ఏవో) దండెం విజయచంద్ర సూచించారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాలు, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి రైతువేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి పద్ధతిని అనుసరించి మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయాలని తెలిపారు. విచక్షణారహితంగా పురుగు మందులు, రసాయన ఎరువులు వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజలు అనేక రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు స్వాతిమాణిక్యం, కుమార్, నర్సింహులు, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ఏఈవోలు గీత, శివతేజ, హార్టికల్చర్ అధికారి బలరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లెడ్ పరిశ్రమలో విధుల్లో ఉన్న కార్మికులు
మే డే స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటం చేయాలి

మే డే రోజున ..నడిచిన పరిశ్రమలు

నందిగామ మే 1 ప్రభాతవార్త : నందిగామ మండల పారిశ్రామికవాడలో ఉన్న కొన్ని పరిశ్రమల యజమానులు కార్మికుల దినోత్సవం రోజున కార్మికుల హక్కులను కాలరాసి వారి శ్రమను దోచుకొని ఉత్పత్తులు పెంచుకొని లాభాలు గడించారు. నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడెం వెళ్లే దారిలో ఉన్న లెడ్ పరిశ్రమలో స్థానికేతర కార్మికులు యదేచ్ఛగా పని చేశారు. కార్మికుల దినోత్సవం రోజున పనిచేయడం ఏమిటని ప్రశ్నిస్తే నోరు మెదపకపోవడం, మేరా సాబ్ కు మాలుమ్ హాయ్.. అంటూ అమాయకంగా సమాధానం ఇచ్చారు. దుర్గంధపూరితమైన వాసనలో కార్మికులు తలకు హెల్మెట్, చేతులకు గ్లౌజెస్, కాళ్లకు బూట్లు, ముఖానికి మాస్కులు వంటి ఎలాంటి భద్రత పరికరాలు లేకుండా పనిచేయడం కనిపించింది. ఈ విషయమై సంబంధిత యాజమానిని వివరణ కోరిన నిరక్ష్యంగా సమాధానం ఇచ్చారు. నందిగామ, వీర్లపల్లి, మేకగూడ, చేగూర్, రంగాపూర్, అప్పరెడ్డి గూడ తదితర గ్రామాల పరిశ్రమలు యదేచ్ఛగా కొనసాగాయి. కార్మికుల శ్రేయస్సు కోసం .. వారి హక్కుల సాధన కోసం పనిచేస్తాం అని ప్రగల్భాలు పలికే ట్రేడ్ యూనియన్ నాయకులు పరిశ్రమల యజమానుల కబంధ హస్తాల్లో ఉంటూ డబ్బులకు, నజరానాలకు అలవాటు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా మే డే రోజున కార్మికుల పక్షాన అటు కార్మిక సంఘాల నేతలు కానీ, పరిశ్రమల పరిశీలన అధికారులు గానీ పరిశ్రమల వైపు కన్నెత్తి చూడకపోవడం పై జనం పెదవి విరుస్తున్నారు

మండలంలో సిఐటియు నాయకులు ఎగురవేసిన కార్మిక జెండా

సిఐటియు షాబాద్ మండల కన్వీనర్ వి. శ్రీనివాస్ పిలుపు

షాబాద్, మే 1, ప్రభాతవార్త : మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని సిఐటియు షాబాద్ మండల కన్వీనర్ వి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు షాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాబాద్ మండల పరిధిలోని అంతారం మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం వద్దతో పాటు షాబాద్ మండలంలోని నాగర్‌గూడ, తిరుమలాపూర్, తాళ్లపల్లి, నాగర్‌కుంట, నరెడ్లగూడ, షాబాద్ మండల కేంద్రం, కేసారం, కక్కులూరు తదితర గ్రామాలలో సీఐటీయూ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కార్ల్ మార్క్స్ చెప్పినట్లుగా "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప. ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే నినాదంతో షాబాద్ మండల కార్మికులు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తోందని, కార్మిక చట్ట వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా సీఐటీయూ ఎదిగిందని తెలిపారు. షాబాద్ మండల పరిధిలోని కార్మికులకు ఏ సమస్య వచ్చినా సీఐటీయూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల అధ్యక్షులు వర్గ సత్తయ్య, రైతు సంఘం మండల నాయకులు గడ్డమీద లక్ష్మయ్య, సత్తయ్య, సీఐటీయూ మండల నాయకులు నరసింహ, కృష్ణ, యాదయ్య, అర్జున్, రవి, మిషన్ భగీరథ యూనియన్ నాయకులు శ్రీకాంత్, మహేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మేడే సందర్భంగా హైతాబాద్ ఇండస్ట్రియల్ లో జెండా ను ఎగరవేసిన పాలమాకుల జంగయ్య, సిపిఐ నాయకులు.

లేబర్ కోడ్లు రద్దు చేయాలి

షాబాద్, మే 1, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో సీపీఐ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. లేబర్ కోడ్ల అమలుతో 8 గంటల పని విధానం నిర్వీర్యమై 12 గంటల పని విధానం అమల్లోకి వస్తోందని పేర్కొన్నారు. దీని వల్ల కార్మికుల జీవన భద్రత దెబ్బతిని శ్రమ దోపిడీ పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం లేబర్ కోడ్ల రద్దు కోసం మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, షాబాద్ మండల కార్యదర్శి నారాయణ, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ ఆనందం, నాయకులు జంగయ్య, నర్సింహులు, రుక్కయ్య, రఘురాం, మధు, మల్లయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కే రామస్వామి

శంకర్‌పల్లి, మే 1, ప్రభాతవార్త : 141 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్ అధ్యక్షతన ఏఐటియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కే రామస్వామి హాజరై ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన దాడి చేయడం మొదలు పెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ నాలుగు లేబర్ కోడలను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేశాడని వాపోయాడు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ వచ్చిన తర్వాత కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు బడా పారిశ్రామికవేత్తలకు అప్పనంగా అమ్మి వేస్తున్నాడని ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాడని

ఏఐటియుసి జెండా ఆవిష్కరణ

దుయ్యబట్టారు కార్మికులకు కనీస వేతనాలు లేక దినదిన గండంగా బ్రతుకుతున్నారు అని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ గ్రేట్ పెన్షన్ సౌకర్యము కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బాబురావు శ్రీను

నర్సింలు నర్సింలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

షాద్‌నగర్‌లో ఘనంగా మే డే వేడుకలు..

పట్టణంలో బైక్ ర్యాలీ

షాద్‌నగర్, మే 1, ప్రభాతవార్త : మన హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడినప్పుడే విజయాలు సాధిస్తామని హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడు ఐక్య పోరాటాలకు సిద్ధంగానే ఉండాలని, నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం ఉద్యమించాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు.. 140 వ కార్మిక దినోత్సవం సందర్భంగా పట్టణంలో సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నడికుడ ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో సెంట్రింగ్ అసోసియేషన్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ .. దేశంలో ఆరు ప్రాథమిక హక్కులు ఉన్నాయనీ అవి సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు, దోపిడీకి వ్యతిరేకంగా హక్కు, మత స్వేచ్ఛ, సాంస్కృతిక మరియు విద్యా హక్కులు మరియు రాజ్యాంగ పరిష్కారాల హక్కులు ఉన్నాయని కార్మికులకు వివరించారు. పనిముట్లు పట్టుకొని శ్రమ చేసి చెమటను చిందించిన ప్రతి వ్యక్తి కార్మికుడేనని అన్నారు. హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం సంఘటితమై పోరాటం చేసినప్పుడే విజయాలు వరిస్తాయని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితమే ఈరోజు మేడే కార్యక్రమం కార్మికులు జరుపుకుంటున్నామని అన్నారు. అసంఘటిత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటి కొరకు అందరూ గుర్తింపు కార్డులు తీసుకోవాలని సూచించారు... ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రంగంపల్లి ఆంజనేయులు, అధ్యక్షులు నడికుడ ఆంజనేయులు యాదవ్,

ఉపాధ్యక్షులు సబావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి పాత్లావత్ రమేష్ నాయక్, కోశాధికారి టేకులపల్లి నర్సింలు, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహిద్దాం

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు

షాద్‌నగర్, మే 1, ప్రభాతవార్త : 141వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే నేడు. 1886 మే 1వ తేదీన చికాగో నగరంలో జరిగిన కార్మిక వర్గ పోరాటంపై విచక్షణ రహితంగా పెట్టుబడిదారీ వర్గం జరిపిన కాల్పుల్లో 5వేల మందికి పైగా కార్మికులు ప్రాణాలర్పించారు. దాని గుర్తుగానే నేటికీ ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటాం అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు అన్నారు. ఈరోజు షాద్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగిన మే డే ఉత్సవాలు కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం. 44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికవర్గాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని ఎన్నికల్లో ఒక మాట, ఎన్నికల తర్వాత ఒక మాట మారుస్తుందని. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే? అని అడుగుతున్నాం. మే 1వ తేదీ స్ఫూర్తితో ప్రపంచ పోరాటాలతో పాటు మన దేశంలో కూడా అనేక పోరాటాలు జరిగాయి. వామపక్ష పార్టీ సంఘాలు తప్ప ఏ సంఘాలు కూడా కార్మిక చట్టాలు కట్టుబడి లేవు. వచ్చే కార్మికులు కూడా ప్రలోభాలకో, భయానికో, భక్తికో, బూర్జువా పార్టీలకు సంబంధించిన కార్మిక వర్గ సంఘాలలో ఉంటున్నారు. అంటే కార్మిక వర్గాన్ని నష్టపరచాలని ఆలోచిస్తూ ఉన్న సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలి. కార్మిక వర్గం పక్షాన నిలబడే వామపక్ష సంఘాలను, అలాగే సీఐటీయూ తదితర సోదర సంఘాలను ఆదరించండి. కార్మికవర్గ చైతన్యంతో ప్రభుత్వాలను నిర్బంధించండి. ఈ ప్రభుత్వాలపై మన కుటుంబాలు మన మీద ఆధారపడి జీవించే వారందరికి చైతన్యం కలిగించండి. ఎన్నికల్లో వారిని ఓడించకపోతే నిరంతరం మనకు కష్టాలు తప్పవు. మన చట్టాలను కాపాడుకుంటూనే అనుకూలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. అనుకూలమైన ప్రభుత్వం అంటే బూర్జువా పార్టీలు కావు వాళ్ల మాటలు మార్చే ప్రభుత్వాలు అబద్దాలు చెప్పే ప్రభుత్వాలు. అందుకోసం వామపక్ష పార్టీలను ఎన్నుకోవాలని మేడే సందర్భంగా కార్మికవర్గానికి విన్నవిస్తున్నా అని వారు అన్నారు కార్యక్రమంల యుటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకటరమణ జిల్లా కార్యదర్శి నరసింహులు. వెంకటయ్య శివారెడ్డి బిజిలి సత్యం రవికుమార్ రాములు బాలయ్య హునియా నాయక్ మున్సిపల్ యూనియన్ అధ్యక్ష యాదయ్య రాజు వెంకటయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హెచ్ రాములు కె రాములు పాండు నాయక్ హమాలీ సంఘం నాయకులు శ్రీను రవి గ్రానైట్స్ టైల్స్ సంఘం నాయకులు జవహర్ పర్వతా లు శ్రీనివాస్ సమీర్ సిపిఎం పార్టీ నాయకులు బాలరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

మన హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాల తోనే విజయం సాధిస్తాం!

సిఐటియు జిల్లా కోషాధికారి బుస్స చంద్రయ్య

కొడంగల్,మే 1ప్రభాతవార్త:
ఎర్రజెండా వారసత్వమే మే డే అని మే దేను వివిధ రాజకీయ పార్టీలు మేడే నిర్వహిస్తు ఎర్రజెండాలు కొనసాగించిన పోరాటాన్ని వక్రీకరించే

కొడంగల్‌లో సిఐటియు జెండాను అవిష్కరిస్తున్న జిల్లా కోశాధికారి

విధంగా కుట్ర జరుగుతుందని సీఐటీయూ జిల్లా కోషాధికారి బుస్స చంద్రయ్య అన్నారు. శుక్రవారం కొడంగల్ మండల కేంద్రంలో సిఐటీయూ అద్వర్యంలో పెద్ద ఎత్తున వివిధ రంగాల కార్మికులతో కలిసి మేడే సందర్బంగా సీఐటీయూ జెంధాను ఎగరవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలోని హే మార్కెట్ సెంటర్ లక్షలాది కార్మికుల ర్యాలీపై అప్పటి ప్రభుత్వం దమనకాండ ఫలితంగా కాల్పుల్లో కార్మికులు రత్తతర్పణం అయ్యారన్నారు. ఆ కార్మికుల రక్తంతో తడిసి ముద్దైన జెంధానే ఎర్రజెంధా అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి పొంది ఎనిమిది గంటల పని దినం కార్మిక హక్కు చట్టాలు సాధించిన రోజే మేడే అన్నారు. కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రబుత్వం 12 గంటల పని దినాన్ని అమలు చేస్తుందన్నారు. అంతేగాక 29 లేబర్ చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికుల పొట్టగొడుతుందన్నారు. ఈ దేశంలో ఉన్న కార్మికులందరినీ ఐక్యం చేసి మేడే సూర్తితో కేంద్ర ప్రబుత్వం మెడలు వంచుతామన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. అంతకుముందు వివిధ రంగాల కార్మికులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మేడే కార్మిక జెంధాను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అద్యక్షులు పకీరప్ప, కార్యదర్శి రమేష్, రాజుమోహన్, మధ్యాహ్న భోజన కార్మికులు ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేడే సందర్బంగా స్ఫూర్తి భవన నిర్మాణ కార్మికులు జెండాను అవిష్కరిస్తున్న కార్మికులు

మహనీయుల సిద్ధాంతాలు నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి

ప్రొపెసర్ కాశిం, జె.బి.రాజు

చేవెళ్ల, మే 1, ప్రభాతవార్త : మహనీయుల సిద్ధాంతాలు నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని దళితసేన జాతీయ అధ్యక్షులు జె.బి.రాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొపెసర్ కాశిం, బసవ మహామానే ట్రస్టు అధ్యక్షులు డా. సిద్ధ రామేశ్వర్ శరనారు బెల్జాల్ అన్నారు. మహనీయుల జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మహనీయుల జాతర కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల జాతర కార్యక్రమం చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయుల జాతర ర్యాలీని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీగా వెళుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా బసవేశ్వర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేజీఆర్ గార్డెన్ లో జరిగిన సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయులు జీవితాలను త్యాగం చేయడంతోనే మనమంతా సంతోషంగా ఉన్నామని తెలిపారు. క్రీస్తు పూర్వమే బుద్ధుడు సమానత్వం బోధించడాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళలు చదువుకోవడానికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశానికి స్వాతంత్ర్య కావాలని ఇంగ్లండ్ లో బ్రిటిష్ వాలను ఎదిరించారని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఎంతో మంది మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ప్రొపెసర్లు అయ్యారన్నారు. చదువుకుంటే జ్ఞానం వస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారని తెలిపారు. గ్రామాల్లో యువత మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చెడు అలవాట్లతో డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. యువత విద్యపై దృష్టి సారించాలన్నారు. బహుజన రాజ్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య సూచించారు. మహనీయుల విగ్రహాలు పెట్టి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేసి వదిలేయొద్దని, వారి ఆలోచన, సిద్ధాంతాలను ప్రజలకు తెలిపేవిధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుల అడుగుజాడల్లో నడవలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ పామేన భీం భరత్, మహనీయుల కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంఛార్జీ దేశమొల్ల ఆంజనేయులు, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బందారి శైలజాఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, సోలిపురం సుచితబల్వంత్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీడి పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, ముడిమ్యాల సొసైటీ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, బీజేపీ యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, మహనీయుల కమిటీ వైస్ చైర్మన్లు మాచన్ పల్లి రామస్వామి, నరేందర్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపలి శ్రీనివాస్, ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘాల సభ్యులు, మేధావులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే